కవర్ స్టోరీ




# AI తో పోరాడగలమా!

ఓ కార్మికుడు... పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇంతలో ఉన్నతాధికారి వచ్చాడు.
తన పక్కన ఉన్న వ్యక్తిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్టుగా ఉత్తరం అందించాడు. తొలగించిన వ్యక్తి స్థానంలో,
ఓ రోబోను తీసుకువచ్చి నిలబెట్టారు. కాసేపటికి మళ్లీ ఉన్నతాధికారి వచ్చాడు.
ఈసారి రెండోవైపు ఉన్న వ్యక్తిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ, అతని స్థానంలోనూ రోబోను తెచ్చారు.
తన పరిస్థితి ఏమిటా అని కంగారుపడుతున్న కార్మికుడికి అడుగుల చప్పుడు వినిపించింది. ఈసారి వచ్చింది ఉన్నతాధికారి
కాదు. తన స్థానంలోనే ఓ రోబో ఉత్తర్వులు తీసుకువచ్చింది. కొన్నాళ్ల క్రితం, ఈ దృశ్యం నవ్వు కలిగించేదేమో!
ఇప్పుడు మాత్రం మన భవిష్యత్తును గుర్తు చేసి భయపెడుతున్నది. పరిశ్రమలు, కార్యాలయాలు, దుకాణాలు...
అన్నిటిలోనూ ఉద్యోగుల బదులు కృత్రిమ మేధస్సే రాజ్యమేలబోతున్నదనే ఆలోచన, కార్యాచరణ కాస్త అభద్రత కలిగించేదే!
నిజంగానే కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- ఏఐ) మన ఉద్యోగ వ్యవస్థను అతలాకుతలం చేయబోతున్నదా!
ఉద్యోగాల సంగతి పక్కన పెడితే... అసలు మానవాళినే తన గుప్పిట్లోకి తీసుకోబోతున్నదా...!!

...✍ కె.ఎల్. సూర్య